# కోల్‌కతా-ముంబై మధ్య 'గతి'

# సరుకు రవాణా రైలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) తర్వాత పెద్ద ఎత్తున వ్యాపార విస్తరణ చేపట్టినట్లు గతి లిమిటెడ్ వెల్లడించింది. జీఎస్‌టీతో లాజిస్టిక్ విధానంలో మార్పులు వచ్చాయని, అందుకు తగ్గట్టుగానే నెట్‌వర్క్ విస్తరణను చేపట్టినట్లు తెలిపింది. లాజిస్టిక్ కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్, నోయిడా, కోల్‌కతా, ఢిల్లీ, బెంగళూరు, ముంబై, అహ్మదాబాద్, అంబాలా, నాగ్‌పూర్‌ల్లో అనుబంధ సంస్థ గతి కెడబ్ల్యూఇ 8 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణాన్ని జతచేసిందని పేర్కొంది. పెద్దఎత్తున లాజిస్టిక్ స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావటంతో డిస్ట్రిబ్యూషన్, వేర్‌హౌజింగ్ సామర్థ్యాలు రెండింతలు పెరగనున్నాయని వెల్లడించింది. డిసెంబరు త్రైమాసికంలో కొత్తగా 80 ఆపరేటింగ్ యూనిట్లను ప్రారంభించింది. మరోవైపు డెలివరీ నెట్‌వర్క్‌ను మరింత వేగవంతం చేసేందుకు కొత్తగా 125 ట్రక్కులను కొనుగోలు చేసింది. ఇదే సమయంలో కోల్‌కతా-ముంబై-కోల్‌కతా మధ్య సరుకు రవాణాను పెంచేందుకు భారతీయ రైల్వే నుంచి రైలును లీజుకు తీసుకుని గురువారం నుంచి కార్యకలాపాలను ప్రారంభించినట్లు కంపెనీ పేర్కొంది. తొలుత 700కు పైగా టన్నుల సామర్థ్యంతో ఈ సర్వీస్‌ను ప్రారంభించినట్లు తెలిపింది.

ఆంధ్రజ్యోతి
Fri, 23 March 2018
epaper.andhrajyothy.com//c/27262877